## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:128 | బుధవారం డిసెంబర్ 3 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# పీఎంవో.. ఇక సేవాతీర్థ్

**ఇప్పటికే ఒడిశా, త్రిపుర, పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల గవర్నర్లు తమ బంగ్లాల పేర్లను మార్చారు.**



- వాయుభవన్‌కు పక్కన ఉన్న ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్-1లోని ఒక భవనాన్ని సేవాతీర్థ్-1గా పిలుస్తారు.
- దీనిలో పీఎంవో కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తారు.
- మిగిలిన రెండు భవనాలు సేవాతీర్థ్-2 మరియు సేవాతీర్థ్-3 నుంచి క్యాబినెట్ సెక్రటేరియట్ మరియు జాతీయ భద్రతా సలహాదారు కార్యాలయం పనిచేయనున్నాయి.
- వలసవాదానికి చిహ్నాలుగా ఉన్న పేర్లను తొలగించి, ప్రజాస్వామ్య పంథాలో పేర్లు పెడుతున్నట్టు తెలుస్తోంది.

దిల్లీ: కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి కార్యాలయాన్ని ఇకనుంచి సేవాతీర్థ్‌గా పిలవనున్నారు. దశాబ్దాలుగా సౌత్‌బ్లాక్‌లోని పీఎంవో నుంచి ప్రధానులు విధులు నిర్వర్తిస్తుండగా.. ఆ కార్యాలయం కొత్త భవనంలోకి మారనుంది. ఈ నేపథ్యంలోనే పేరు మార్పుపై ప్రకటన వచ్చింది.
రాజ్‌భవన్ పేరుతో కొనసాగుతోన్న గవర్నర్ల అధికారిక నివాసాలను ఇకపై 'లోక్‌భవన్'గా మార్చాలని కేంద్రం ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఒడిశా, త్రిపుర, పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల గవర్నర్లు తమ బంగ్లాలను లోక్‌భవన్‌గా మార్చారు. మిగతా రాష్ట్రాలు కూడా పేరు మార్చాలని కేంద్రం నుంచి సూచనలు వచ్చాయి.

మిగతాది 2లో

## 'సర్'పై చర్చకు ప్రభుత్వం అంగీకారం.. 9న లోక్‌సభలో డిబేట్!



మిగతాది 2లో

- పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభం కాగా, తొలిరోజే 'సర్'పై చర్చించాల్సిందేనని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి.
- ఆందోళనల కారణంగా తొలిరోజు లోక్‌సభ మంగళవారానికి వాయిదా పడింది. రాజ్యసభలోనూ ఇదే అంశంపై విపక్షం పట్టుబట్టి వాకౌట్ చేసింది.
- రెండో రోజు సమావేశాల్లో కూడా విపక్షాలు ఆందోళనకు దిగడంతో, స్పీకర్ అఖిలపక్ష సభ్యులతో సమావేశం నిర్వహించారు.

## మానవబాంబు అంటూ బెదిరింపు..

**హైదరాబాద్ వస్తోన్న విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్**




- అధికారులు అప్రమత్తమై, విమానాన్ని ముంబైకి దారి మళ్లించి అత్యవసరంగా దింపారు.
- విమానంతో సహా ప్రయాణికులను ఐసోలేషన్ ప్రాంతానికి తరలించి, ముమ్మర తనిఖీలు చేపట్టారు.
- ప్రయాణికుల పరిస్థితి: ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నారని అధికారులు ప్రకటించారు.
- దర్యాప్తు: ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోంది. ప్రయాణికుల సంఖ్య తెలియాల్సి ఉంది.

మిగతాది 2లో

## వైకాపా హయాంలో ఒక్క తట్ట మట్టి వేశారా?: నిమ్మల



2 లో

## అమరావతిలో రెండో విడత భూసమీకరణకు ఆదేశాలు.. సీఆర్డీఏకు బాధ్యతలు!



2 లో

# పీఎం కుసుమ్..

## రూఫ్‌టాప్ ప్రాజెక్టులు వేగంగా అమలు చేయాలి: చంద్రబాబు

- నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి.
- ట్రాన్స్‌మిషన్ నష్టాలను గణనీయంగా తగ్గించాలి.
- విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించేందుకు ఎంవోయూలు కుదుర్చుకోవాలి.
- ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఎంవోయూలు చేసుకోవాలి.
- పీఎం కుసుమ్ సహా రూఫ్‌టాప్ ప్రాజెక్టులు వేగంగా అమలు చేయాలి.
- ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులు 60 రోజుల్లో కార్యాచరణ ప్రారంభించాలి.
- ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాది ప్రోత్సాహకాలు కొనసాగించాలి.
- థర్మల్ పవర్ స్టేషన్లలోని బూడిదను వినియోగించాలి.
- ప్రభుత్వ భవనాలపై సౌర విద్యుత్ ప్రాజెక్టులు చేపట్టాలి.
- ప్రభుత్వ శాఖల్లో, ప్రజల్లో విద్యుత్ పొదుపుపై అవగాహన కల్పించాలి.
- ఆర్టీసీకి త్వరలో వెయ్యి ఈవీ బస్సులు రానున్నాయి.
- రాష్ట్రంలో 5 వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలి.



2లో..

## మహేశ్వరంలో రూ.8వేల కోట్లతో డ్రోన్లకు ప్రత్యేక డిఫెన్స్ ఫెసిలిటీ: మంత్రి శ్రీధర్‌బాబు



2 లో

## 'ఫ్రాడ్ కా ఫుల్‌స్టాప్' ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన తెలంగాణ డీజీపీ



2 లో

# తెలంగాణ రాజ్‌భవన్.. ఇక 'లోక్ భవన్'




హైదరాబాద్: తెలంగాణ రాజ్‌భవన్ పేరును లోక్‌భవన్‌గా మారుస్తూ రాష్ట్రప్రభుత్వ నోటిఫికేషన్ జారీ చేసింది. అన్ని రాజ్‌భవన్‌లను లోక్‌భవన్‌గా మార్చాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వలసవాద వాసనలను తుడిచిపెట్టేందుకు..రాజ్‌భవన్, రాజ్ నివాస్‌ల పేర్లను లోక్‌భవన్, లోక్‌నివాస్‌లుగా మార్చే అంశాన్ని పరిశీలించాలని గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లకు సూచిస్తూ ఇటీవల కేంద్ర హోంమంత్రిత్వ శాఖ రాసిన లేఖకు అనుగుణంగా చాలా రాష్ట్రాల్లో చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే పశ్చిమబెంగాల్, తమిళనాడు, గుజరాత్, అస్సాం, కేరళ, త్రిపుర, ఒడిశా రాజ్‌భవన్‌లను లోక్‌భవన్‌లుగా మార్చారు. ఇప్పుడు ఆ జాబితాలో తెలంగాణ కూడా చేరింది.

# ఏపీలో 'మొంథా' నష్టం రూ.6,352 కోట్లు..

## అమిత్ షాకు వివరించిన మంత్రి లోకేశ్

**ఏపీలో మొంథా తుపాను కారణంగా రూ.6,352 కోట్ల మేర నష్టం వాటిల్లిందని రాష్ట్ర మంత్రులు లోకేశ్, అనిత.. కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి నివేదిక అందజేశారు.**



మిగతాది 2లో

# ఫుడ్ పాయిజన్..

## 15 మంది విద్యార్థులకు అస్వస్థత..

### ఒకరి పరిస్థితి విషమం

కృష్ణవేణి చౌక్: గద్వాల జిల్లా కేంద్రంలోని ఎస్సీ వసతిగృహంలో కలుషిత ఆహారం తిని 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.



2 లో


## అమరావతిలో రెండో విడత భూసమీకరణకు ఆదేశాలు.. సీఆర్డీఏకు బాధ్యతలు!




2 లో

## అమరావతిలో రెండో విడత భూసమీకరణకు ఆదేశాలు.. సీఆర్డీఏకు బాధ్యతలు!

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధిలో భాగంగా రెండో విడత భూసమీకరణకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఏడు గ్రామాల్లో 16,666.57 ఎకరాల పట్టా, ఎసైన్డ్ భూమి సమీకరణ బాధ్యతను సీఆర్డీఏ కమిషనర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని వైకుంఠపురంలో 1,965 ఎకరాలు, పెద్దమద్దూరులో 1,018 ఎకరాల పట్టా, యండ్రాయి గ్రామ పరిధిలో 1,879 ఎకరాల పట్టా, 46 ఎకరాల అసైన్డ్ భూమి.. కర్లపూడి లేమల్లెలో 2,603 ఎకరాల పట్టా భూమి, 51 ఎకరాల అసైన్డ్ భూమిని సమీకరించనున్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలోని హరిశ్చంద్రపురంలో 1,448.09 ఎకరాల పట్టా, 2.29 ఎకరాల అసైన్డ్, పెదపరిమిలో 5,886.18 ఎకరాల పట్టా మరో గ్రామం కలిపి మొత్తం 7 గ్రామాల్లో 16,562.52 ఎకరాల పట్టా భూములు, 104.01 ఎకరాల అసైన్డ్‌భూముల్ని సమీకరించాలని సీఆర్డీఏ కమిషనర్‌ను ఆదేశించింది. ఈ భూసమీకరణలో 3,828.30 ఎకరాల ప్రభుత్వ భూమి కూడా ఉంది.

## ఏపీలో 'మొంథా' నష్టం రూ.6,352 కోట్లు..

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: ఏపీలో మొంథా తుపాను కారణంగా రూ.6,352 కోట్ల మేర నష్టం వాటిల్లిందని రాష్ట్ర మంత్రులు లోకేశ్, అనిత.. కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి నివేదిక అందజేశారు. పార్లమెంట్ హాల్‌లోని అమిత్ షా ఛాంబర్‌లో జరిగిన సమావేశంలో లోకేశ్, అనితతోపాటు తెదేపా ఎంపీలు పాల్గొన్నారు. మొంథా తుపాను వల్ల ఏపీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని చెప్పారు. మొత్తం 3,109 గ్రామాలు తుపాను వల్ల ప్రభావితమయ్యాయని పేర్కొన్నారు. ప్రతి ప్రభావిత కుటుంబానికి తక్షణ సాయంగా ఏపీ ప్రభుత్వం తరఫున రూ.3 వేలు అందించామని చెప్పారు.వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.271 కోట్లు, రోడ్లు, మౌలిక సదుపాయాలకు రూ.4,324 కోట్లు, విద్యుత్ రంగానికి రూ.41 కోట్లు, నీటి వనరులు ప్రాజెక్టులకు రూ.369 కోట్లు, శాశ్వత నిర్మాణాలకు రూ.1302 కోట్ల మేర నష్టం వాటిల్లిందని వివరించారు. మొత్తం రూ.6,352 కోట్ల నష్టంలో ఎన్డీఆర్ఎఫ్ మార్గదర్శకాల ప్రకారం తక్షణ ఉపశమనం, తాత్కాలిక పునరుద్ధరణ కోసం రూ.902 కోట్లు అవసరమన్నారు. తుపాను నష్టంపై కేంద్ర బృందం క్షేత్రస్థాయి పరిశీలన కూడా జరిపిందని అమిత్ షాకు లోకేశ్ తెలిపారు. అనంతరం కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిశారు. మొంథా తుపాను నష్టంపై నివేదిక అందజేశారు. పరిహారం త్వరగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## దళారులను ఆశ్రయించవద్దు



**పుల్లల చెరువు,డిసెంబర్ 3 జనసముద్రం న్యూస్.**

సొంత ఇళ్లు కట్టుకొనే లబ్ధిదారులు దళారులను ఆశ్రయించవద్దని హౌసింగ్ డీఈ సురేష్ బాబు అన్నారు.మంగళవారం డీఈ సురేష్ బాబు విలేకరులతో మాట్లాడుతూ,ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం ద్వారా అర్హులైన పేదలందరు ఇళ్లకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు..ఇళ్లదరఖాస్తు కోసం ప్రభుత్వం సర్వే గడువును మరో 14 రోజులు పొడిగించినట్లు ఆయన తెలిపారు.గృహాలను నిర్మించుకో నే లబ్ధిదారులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,బ్యాంక్ ఖాతా,ఇంటిస్థలం పట్టా లేదా పొజిషన్ సర్టిఫికెట్,2 ఫోటోలు తదితర వివరాలతో గృహనిర్మాణ శాఖ అధికారులను సంప్రదించి వివరాలను నమోదు చేసుకోవాలన్నారు.దళారులను ఆశ్రయించకుండా నేరుగా గృహనిర్మాణ శాఖ అధికారులను కలిసి లబ్ది పొందాలన్నారు.

## వైకాపా హయాంలో ఒక్క తట్ట మట్టి వేశారా?: నిమ్మల

మొదటి పేజీ తరువాయి

మంగళగిరి: వైకాపా ప్రభుత్వంలో ఒక్క తట్ట మట్టి కూడా వేసిన పాపాన పోలేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. రాయలసీమ జీవనాడి హంద్రీనీవాకు ఐదేళ్ల జగన్ పాలనలో చేసిందేమీ లేదని అన్నారు. మంగళగిరిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తొలి ఏడాదిలోనే హంద్రీనీవాకు రూ.3,869 కోట్లు వెచ్చించినట్లు చెప్పారు. " ఐదేళ్లలో మీరు చేయలేని పనిని ఒక్క ఏడాదిలో మేం చేశాం. మండు వేసవిలోనూ రాయలసీమలో జలాశయాలు జలకళతో ఉట్టిపడుతున్నాయి. రాయలసీమ బిడ్డలు పూజలు చేసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు" అని అన్నారు.

## అమరావతిలో రెండో విడత భూసమీకరణకు ఆదేశాలు.. సీఆర్డీఏకు బాధ్యతలు!

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధిలో భాగంగా రెండో విడత భూసమీకరణకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఏడు గ్రామాల్లో 16,666.57 ఎకరాల పట్టా, ఎసైన్డ్ భూమి సమీకరణ బాధ్యతను సీఆర్డీఏ కమిషనర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని వైకుంఠపురంలో 1,965 ఎకరాలు, పెద్దమద్దూరులో 1,018 ఎకరాల పట్టా, యండ్రాయి గ్రామ పరిధిలో 1,879 ఎకరాల పట్టా, 46 ఎకరాల అసైన్డ్ భూమి.. కర్లపూడి లేమల్లెలో 2,603 ఎకరాల పట్టా భూమి, 51 ఎకరాల అసైన్డ్ భూమిని సమీకరించనున్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలోని హరిశ్చంద్రపురంలో 1,448.09 ఎకరాల పట్టా, 2.29 ఎకరాల అసైన్డ్, పెదపరిమిలో 5,886.18 ఎకరాల పట్టా మరో గ్రామం కలిపి మొత్తం 7 గ్రామాల్లో 16,562.52 ఎకరాల పట్టా భూములు, 104.01 ఎకరాల అసైన్డ్‌భూముల్ని సమీకరించాలని సీఆర్డీఏ కమిషనర్‌ను ఆదేశించింది. ఈ భూసమీకరణలో 3,828.30 ఎకరాల ప్రభుత్వ భూమి కూడా ఉంది.

## ఫుడ్ పాయిజన్..
## 15 మంది విద్యార్థులకు అస్వస్థత..

మొదటి పేజీ తరువాయి

వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ఇవాళ ఉదయం అల్పాహారం తిన్న విద్యార్థులు యథావిధిగా పాఠశాలకు వెళ్లారు. అరగంట అనంతరం విద్యార్థులకు వాంతులు కావడంతో.. వారిని ఆస్పత్రికి తరలించారు. ఉదయం పెట్టిన ఉప్మాలో పురుగులు వచ్చాయని, ఆ విషయాన్ని వార్డెన్‌కు చెప్పడంతో పారవేశారని విద్యార్థులు తెలిపారు. ఆ తర్వాత అరటిపళ్లు, బిస్కెట్లు తిని స్కూల్‌కి వెళ్లారు. కొద్దిసేపటికే కడుపునొప్పి, వాంతులైనట్లు విద్యార్థులు చెబుతున్నారు.

## పార్థివదేహానికి నివాళు లర్పించిన టిడిపి నాయకులు.



**పుల్లల చెరువు,డిసెంబర్ 3 జన సముద్రం న్యూస్.**

మండలం లోని శత కోడు మాజీ సర్పంచ్ బందెల.సుబ్బారావు మంగళవారం మృతి చెందారు.సుబ్బారావు పార్థివదేహానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆయన మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు.ఆయన కుటుంబాన్ని పరామర్శించి,పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కందుల.వెంకటయ్య,టిడిపి మండల కన్వీనర్ పోట్ల.గోవిందు, సీనియర్ నాయకులు కాకర్ల.కోటయ్య, బోగోలు.సుబ్బారెడ్డి, పయ్యావుల. ప్రసాద్,మెడికొండ. లక్ష్మీ నారాయణ, సోమేపల్లి.సుబ్బారావు, కొమిరిశెట్టి. ఎర్రయ్య,దాసరి. కృష్ణమూర్తి,టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీఎంవో.. ఇక సేవాతీర్థ్

మొదటి పేజీ తరువాయి

వలసవాదానికి చిహ్నాలుగా ఉన్న పేర్లను తొలగించి ప్రజాస్వామ్య పంథాలో పేర్లను పెడుతున్నట్టు సమాచారం.

భాజపా తరఫున 'సోనియా గాంధీ'.. కేరళ స్థానిక ఎన్నికల్లో విచిత్రం..

సెంట్రల్ విస్టా అభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా కీలకమైన ప్రభుత్వ కార్యాలయాలను న్యూ ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్‌లోకి మార్చనున్నారు. వాయుభవన్‌కు పక్కన ఉన్న ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్–1లో ఒక భవనాన్ని సేవాతీర్థ్–1గా పిలవనున్నారు. దానిలో పీఎంవో కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నారు. మిగిలిన రెండు భవనాలు సేవాతీర్థ్–2, సేవాతీర్థ్–3 నుంచి క్యాబినెట్ సెక్రటేరియట్, జాతీయ భద్రతా సలహాదారు కార్యాలయం పనిచేయనున్నాయి. ఇప్పటికే ఎన్‌క్లేవ్‌లో కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి.

## 'సర్'పై చర్చకు ప్రభుత్వం అంగీకారం.. 9న లోక్‌సభలో డిబేట్!

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో చర్చించేందుకు అధికార పక్షం అంగీకరించింది. ఈ విషయాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో మంగళవారం సమావేశమైన అనంతరం కాంగ్రెస్ నేత కె.సురేశ్ వెల్లడించారు. డిసెంబర్ 8న వందేమాతరంపై, 9న ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో చర్చ జరగనున్నట్లు తెలిపారు.పార్లమెంటు శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. తొలిరోజే 'సర్'పై చర్చించాల్సిందేనని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ ఆందోళనల మధ్య సభ మంగళవారానికి వాయిదా పడింది. అటు రాజ్యసభలోనూ ఇదే అంశంపై చర్చకు విపక్షం పట్టుబట్టి చివరకు వాకౌట్ చేసింది. చర్చకు ప్రభుత్వం విముఖం కాదని, కాలపరిమితిని నిర్దేశించాలనుకోవడం మాత్రం తగదని అధికారపక్షం పేర్కొంది.

**భాజపా తరఫున 'సోనియా గాంధీ'.. కేరళ స్థానిక ఎన్నికల్లో విచిత్రం..రో**

రెండోరోజు సమావేశాల్లోనూ ఇవే అంశాలపై విపక్షాలు ఆందోళనకు దిగడంతో స్పీకర్ అఖిలపక్ష సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఎట్టకేలకు అధికార పక్షం చర్చకు అంగీకరించింది. అయితే, ప్రత్యేకంగా 'సర్'పై కాకుండా.. ఎన్నికల సంస్కరణలు అనే విస్తృత అంశాన్ని సభ ముందు ఉంచనున్నట్లు తెలుస్తోంది.

## మానవబాంబు అంటూ బెదిరింపు..

మొదటి పేజీ తరువాయి

మానవబాంబు ఉందంటూ బెదిరింపు రావడంతో ఇండిగో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయింది. కువైట్ నుంచి హైదరాబాద్ వస్తోన్న విమానంలో ఈ భయానక ఘటన చోటుచేసుకుంది. దాంతో అధికారులు విమానాన్ని ముంబయికి దారి మళ్లించారు. సంబంధిత అధికారులను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.కువైట్ నుంచి వస్తోన్న ఇండిగో విమానం మంగళవారం హైదరాబాద్‌లో ల్యాండ్ కావాల్సిఉంది. అది రావడానికి ముందు హైదరాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. విమానంలో మానవబాంబు ఉందని ఆ మెయిల్ పంపిన దుండగులు బెదిరించారు. దాంతో అప్రమత్తమైన అధికారులు ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా విమానాన్ని దారి మళ్లించి, ముంబయిలో అత్యవసరంగా దింపారు. తర్వాత విమానంతో సహా ప్రయాణికులను ఐసోలేషన్ ప్రాంతానికి తరలించి, ముమ్మర తనిఖీలు చేపట్టారు. ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నారని అధికారులు వెల్లడించారు. ప్రయాణికుల సంఖ్య తెలియాల్సి ఉంది. ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోంది.

## పీఎం కుసుమ్.. రూఫ్‌టాప్ ప్రాజెక్టులు వేగంగా అమలు చేయాలి: చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

అమరావతి: విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సచివాలయంలో విద్యుదుత్పత్తి, పంపిణీలో వ్యయం తగ్గింపు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ట్రాన్స్‌మిషన్ నష్టాలను గణనీయంగా తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. "విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఎంవోయూలు కుదుర్చుకోవాలి. ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఎంవోయూలు చేసుకోవాలి. రాష్ట్రంలో పీఎం కుసుమ్ సహా రూఫ్‌టాప్ ప్రాజెక్టులు వేగంగా అమలు చేయాలి. ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులు 60 రోజుల్లో కార్యాచరణ ప్రారంభించేలా చూడాలి. ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాది ప్రోత్సాహకాలు కొనసాగించాలి. థర్మల్ పవర్ స్టేషన్లలోని బూడిదను వివిధ అవసరాలకు వినియోగించాలి. ప్రభుత్వ భవనాలపై సౌర విద్యుత్ ప్రాజెక్టులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల్లోనూ విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఆర్టీసీకి త్వరలోనే వెయ్యి ఈవీ బస్సులు వస్తాయి. రాష్ట్రంలో 5వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలి"అని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.

సమీక్షలో విద్యుత్ వ్యవస్థపై గత ప్రభుత్వ విధానాలు ప్రస్తావనకు వచ్చాయి. అసమర్థ నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని గత పాలకులు అస్తవ్యస్థం చేశారని సీఎం చంద్రబాబు విమర్శించారు. పీపీఏ రద్దుతో రూ.9వేల కోట్ల భారాన్ని వైకాపా ప్రభుత్వం ప్రజలపై మోపిందన్నారు. విద్యుత్ వినియోగించకుండానే ప్రజాధనాన్ని కంపెనీలకు చెల్లించిందని చెప్పారు.

## మహేశ్వరంలో రూ.8వేల కోట్లతో డ్రోన్లకు ప్రత్యేక డిఫెన్స్ ఫెసిలిటీ: మంత్రి శ్రీధర్‌బాబు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణలో డ్రోన్లకు ప్రత్యేక డిఫెన్స్ ఫెసిలిటీని జేఎస్‌డబ్ల్యూ కంపెనీ ఏర్పాటు చేయడం రాష్ట్రానికి గర్వకారణమని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో జెఎస్‌డబ్ల్యూ డ్రోన్ కంపెనీ ఏర్పాటుకు పార్థ జిందాల్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీధర్‌బాబు (%బాతీఅస్త్రఘ్రుతీఝఎబ%) మాట్లాడుతూ..రూ.8వేల కోట్ల అంచనా వ్యయంతో దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో కుదిరిన ఒప్పందం ప్రకారం ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ ఫెసిలిటీతో మహేశ్వరంలో భారీ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు రానున్నాయని తెలిపారు. అనేక రాష్ట్రాలు ఆహ్వానించినప్పటికీ జేఎస్‌డబ్ల్యూ సంస్థ తెలంగాణను ఎంచుకోవడం రాష్ట్ర పారిశ్రామిక విధానం బలాన్ని చాటుతుందని తెలిపారు. ఈ నెల 8, 9 తేదీల్లో జరగబోయే గ్లోబల్ సమ్మిట్ ద్వారా మరిన్ని పెట్టుబడులు రాబోతున్నాయని, రాష్ట్ర అభివృద్ధిని మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి వివరించారు.

## 'ఫ్రాడ్ కా ఫుల్‌స్టాప్' ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన తెలంగాణ డీజీపీ

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: మన అప్రమత్తతే సైబర్ నేరాల బారిన పడకుండా కాపాడుతుందని తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. సైబర్ నేరాలపై అవగాహనకు రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. 'ఫ్రాడ్ కా ఫుల్‌స్టాప్' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ఆరు వారాలపాటు ఈ ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. పేద, ధనిక తేడా లేకుండా అందరూ సైబర్ నేరాలకు గురవుతున్నారని చెప్పారు. అత్యాశ వల్లే చాలా మంది నష్టపోతున్నారని తెలిపారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దేశవ్యాప్తంగా గతేడాది సైబర్ నేరాలు పెరిగితే.. తెలంగాణలో తగ్గాయని చెప్పారు.

## తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో వైఎస్ జగన్‌ను కలిసిన అనంతపురం జిల్లా వైయస్ఆర్ యువజన విభాగం నాయకులు సంగిరెడ్డి అమర్నాథ్ రెడ్డి

### జగన్‌కు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అమర్నాథ్ రెడ్డి



**జనసముద్రం న్యూస్,డిసెంబర్ 02,తాడేపల్లి:** మంగళవారం రోజున తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని అనంతపురం జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు, అనంతరం అనంతపురం జిల్లా డాగురే ఫోటోగ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి, జిల్లా వైయస్ఆర్ యువజన విభాగం నాయకులు సంగిరెడ్డి అమర్నాథ్ రెడ్డి ఈ సందర్భంగా వైఎస్ జగన్ గారిని కలిసి ముందస్తు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

భేటీ సందర్భంగా జిల్లా అభివృద్ధి, ఫోటోగ్రాఫర్ సంఘ సమస్యలు, యువత ఉపాధి అవకాశాలు మరియు ప్రాంతీయ అభ్యున్నతికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. సంక్షేమ పరిపాలన, ప్రజా సమస్యల పరిష్కారానికి జగన్ చూపుతున్న కట్టుబాటును అమర్నాథ్ రెడ్డి ప్రశంసించారు.



అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, యువత అభివృద్ధికి కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రజలకు మరింత సేవ చేస్తామని తెలిపారు

# మోడల్ స్కూల్లో గణిత ఒలంపియాడ్ పరీక్ష

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శంకర్ నారాయణ డిక్షనరీలు పంపిణీ






ఎల్కతుర్తి డిసెంబర్ 02(జనసముద్రం)
జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 2, 2025 మంగళవారం రోజున హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో గణిత ఒలంపియాడ్ పరీక్షను నిర్వహించారు. పదవ తరగతి చదువుతున్న 70 మంది విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొన్నారు. గణిత ఒలంపియాడ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన తొలి పది మంది విద్యార్థులకు ప్రతిభ పురస్కారంగా శంకర్ నారాయణ డిక్షనరీలను ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వి. లలిత చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ లలిత మాట్లాడుతూ, "ఈ తరహా గణిత ఒలంపియాడ్ పరీక్షలు విద్యార్థుల్లో సమస్య పరిష్కార నైపుణ్యాలను, తార్కిక ఆలోచన శక్తిని పెంపొందించడంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని బలోపేతం చేస్తాయి" అని పేర్కొన్నారు.
అధ్యాపక బృందం మాట్లాడుతూ, మధురమ్మ ట్రస్ట్ ప్రతి సంవత్సరం విద్యార్థులలో దాగి ఉన్న గణిత ప్రతిభను వెలికి తీయడానికి టాలెంట్ టెస్టులు నిర్వహించడం, ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులకు విద్యాపరమైన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని తెలిపారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అక్షిత, శ్రీ శేష్మ చెర్రీ, అంకిత, విశ్వరాజ్యశ్రీ, నాగేంద్ర, హన్సిక, కీర్తి ప్రియ, మాధురి, కీర్తనలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి. రాజశ్రీ, పి. శ్రీధర్‌రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

# టీవీ9 రిపోర్టర్ రవికిరణ్, తండ్రి కొల్లి లాజర్, పార్థివదేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జారే , జూపల్లి రమేష్



జన సముద్రం న్యూస్.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
అశ్వారావుపేట మున్సిపాలిటీ లో మంగళవారం ఉదయం విషాదఛాయలు అలుముకున్నాయి. స్థానికంగా పేరు పొందిన కొల్లి లాజర్, కన్నుమూయడంతో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు తీవ్ర విచారంలో మునిగిపోయారు. ఆయన పార్థివదేహాన్ని చివరి దర్శనార్థం కుటుంబ సభ్యులు ఇంటి వద్ద ఉంచగా,అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.జూపల్లి రమేష్ ప్రత్యేకంగా వచ్చి లాజర్, పార్థివదేహానికి పుష్పాంజలి అర్పించారు. ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ ఆయన కుటుంబ సభ్యులను ఆదరిస్తూ
"కొల్లి లాజర్, మా ప్రాంతంలో ఎంతో స్నేహసౌభ్రాతృత్వంతో జీవించారు. మంచి మనసు, మానవతా విలువలతో కూడిన వ్యక్తి. ఆయన మరణం ఈ ప్రాంతానికి తిరుగులేని లోటు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను" అని భావోద్వేగంగా తెలిపారు. అశ్వరావుపేట నియోజకవర్గం నాయకులు జూపల్లి రమేష్ మాట్లాడుతూ రవికిరణ్ వంటి మంచి జర్నలిస్టును పెంచిన కుటుంబ నేపథ్యం ఆయన వ్యక్తిత్వానికి చెబుతుంది. కుటుంబ సభ్యులకు నా ప్రగడ సానుభూతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మ రాంబాబు. జూపల్లి ప్రమోద్. నంద్రు రమేష్.కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ పురోహిత సంఘం వారి వారిశుభాశీస్సులు పొందిన బిఆర్ఎస్, సిపిఎం, జిడిపి కూటమి బలపరుస్తున్న సర్పంచి అభ్యర్థి మానే. రామకృష్ణ,1,2,3 వార్డు సభ్యులుఉడత.రమేష్, పూర్ణచంద్రరావు, గంగాభవాని





జన సముద్రం న్యూస్ డిసెంబర్ 2 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం
డిసెంబర్ 11వ తేదీన జరుగుతున్నభద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా టిఆర్ఎస్, సిపిఎం, జిడిపి పార్టీలు బలపరుస్తున్న భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి శ్రీమానె. రామకృష్ణ1, 2,3 వార్డుల కు వార్డు మెంబర్స్ గా పోటీ చేస్తున్న ఉడత. రామకృష్ణ, పూర్ణచందర్రావు, గంగాభవాని మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహిస్తూ సూపర్ బజార్ సెంటర్లోరాజుల సత్రం సమీపంలో జరుగుతున్న బ్రాహ్మణ పురోహిత సంఘ సమావేశంలో పాల్గొని పురోహితులను తమకు ఓట్లు వేసి గెలిపించవలసినదిగా సర్పంచ్ అభ్యర్థి, వార్డ్ మెంబర్స్ కోరారు. మీ శుభాశీస్సులతో గత అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే విజయం సాధించారని, దివ్య క్షేత్రం భద్రాచలం గ్రామపంచాయితీ ఎన్నికలలో పురోహితుల శుభాశీస్సులు పొందడానికి వచ్చామని సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ, రామాలయ పరిసర ప్రాంతాలలో ఉన్న 1,2,3. వార్డులకు పోటీ చేస్తున్న అభ్యర్థులు పురోహితులను కోరారు. బ్రాహ్మణ సమాజంతో టిఆర్ఎస్ పార్టీకి సత్సంబంధాలు ఉన్నాయని, బ్రాహ్మణులకు కుల ధ్రువీకరణ పత్రాలు అందించడంలో, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఏర్పాటు చేసి బ్రాహ్మణులకు విదేశీ విద్య, మొదలగు ఇతర సంక్షేమ పథకాలను అందించిన ఘనత గత ముఖ్యమంత్రి బ్రాహ్మణ శ్రేయోభిలాషి శ్రీ కేసీఆర్ కేదక్కిందని సర్పంచ్ అభ్యర్థి రామకృష్ణ తెలియజేస్తూ, దివ్య క్షేత్రం భద్రాద్రి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.
మాకూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని బిఆర్ఎస్ అభ్యర్థులు కోరారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థులతో పాటు3 పార్టీల కేడర్ కూడా పాల్గొన్నారు.

# పీజేఆర్ నగర్ కాలనీలో మల్టీపర్పస్ కాంప్లెక్స్



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి డిసెంబర్ 3
124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పి జె ఆర్ నగర్ లో రెండు కోట్ల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులలో భాగంగా నిర్మిస్తున్న మొదటి అంతస్తు స్లాబు నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ కాలనీలో నిర్మిస్తున్న మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులలో భాగంగా మొదటి అంతస్తు స్లాబు నిర్మాణాన్ని నాణ్యతప్రమానాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. పీజేఆర్ నగర్ కాలనీ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుంది అని, అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్ ను అన్ని హంగుల తో సకల సౌకర్యాల తో నిర్మిస్తామని కార్పొరేటర్ తెలియచేసారు. ఫంక్షన్ హాల్ పేద మధ్య తరగతి ప్రజలకు ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలియచేసారు. ఫంక్షన్ హాల్ లో వివాహాది శుభకార్యాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుంది అని అన్నారు. ఫంక్షన్ హాల్ మరియు చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, యాదగిరి, శ్రీను, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలో డ్రైనేజ్ సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్




జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి డిసెంబర్ 3
హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ మెయిన్ రోడ్ వద్ద సెవెరేజ్ లైన్ మరియు స్టాం వాటర్ లైన్లు బ్లాక్ అయ్యి చుట్టుపక్కల కాలనీలలో ప్రతి రోజు డ్రైనేజ్ పొంగుతున్నదని కాలనీ వారి సమాచారం మేరకు జి హెచ్ ఎం సి ఇంజనీరింగ్ మరియు జలమండలి అధికారులతో కలిసి పరిశీలించి తక్షణమే శుభ్రపరచాలని అధికారులతో చెప్పిన హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, సెవెరేజ్ లైన్ మరియు స్టాం వాటర్ లైన్లు బ్లాక్ అయ్యి చుట్టుపక్కల కాలనీలలో ప్రతి రోజు డ్రైనేజ్ పొంగుతున్నదని కాలనీ వారి సమాచారం మేరకు జి హెచ్ ఎం సి ఇంజనీరింగ్ మరియు జలమండలి అధికారులతో కలిసి పరిశీలించి తక్షణమే శుభ్రపరచాలని అలానే జలమండలి అధికారులను బకెట్ క్లీనింగ్ చేయించాలని చెప్పడం జరిగింది, అలానే జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సిల్ట్ క్లీనింగ్ చేయడం దగ్గరుండి పరిశీలించడం జరిగిందని చెప్పడం జరిగింది, అలానే ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతూ సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని నార్నె శ్రీనివాసరావు పేర్కొన్నారు. అలానే పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదితామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏఈ రాజీవ్ , వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి అడిషనల్ డీ జీ ఎం శివ , వర్క్ ఇన్స్పెక్టర్ నాగరాజు, వారి సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప పడిపూజకు మాజీ ఎమ్మెల్యే పైళ్ల లకు ఆహ్వానం

యాదాద్రి భువనగిరి జిల్లా (డిసెంబర్.02)
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగు గ్రామంలో డిసెంబర్ 7 రోజున ఉదయం 9 గంటలకు ప్రాథమిక పాఠశాలలో అరిగే వెంకటేష్ గురు స్వామి 18వ మహా పడిపూజకు రావలసిందిగా మంగళవారం రోజున మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కనకబోయిన రాజ మల్లేష్ (బాబు) గురుస్వామి,ఇస్త్రారి గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.



# జనసంద్రోహంగ జనగాం పాండు సర్పంచ్ అభ్యర్థి నామినేషన్





యాదాద్రి భువనగిరి జిల్లా (డిసెంబర్.02)
జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం తుక్కపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా జనగాం పాండు మంగళవారం రోజున అనాజిపురం గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి ఎన్నికల క్లస్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. జనగాం పాండుకి మద్దతు తెలుపుతూ తుక్కపురం గ్రామం నుండి అనాజిపురం ఎన్నికల క్లస్టర్ కార్యాలయం వరకు భారీ సంఖ్యలో బైక్ ర్యాలీగా మరియు మహిళలు ఆటోల్లో వచ్చి నామినేషన్ దాఖలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నోముల మహేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ రాసాల మల్లేష్,యదాద్రి భువనగిరి జిల్లా యాదవ్ సంఘము అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్,మాజీ ఎంపీటీసీ నల్లమాస శారదా సత్యనారాయణ గౌడ్,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రాసాల శేఖర్ రెడ్డి,పడమటి జైపాల్ రెడ్డి,గూడూరు బాల్ రెడ్డి,జక్కడి శేఖర్ రెడ్డి,కొల్లోజు వెంకటేష్ చారి,జనగాం మహేష్,రత్నాపురం పురుషోత్తం,వార్డ్ మెంబర్స్ అభ్యర్థి జనగాం ఇంద్రారమ్మ,రత్నాపురం శ్రీకాంత్,జనగాం మహేష్,రాసాల క్రాంతి యాదవ్,రాసాల లింగస్వామి యాదవ్,రాసాల క్రాంతి యాదవ్,వల్లపు సతీష్ యాదవ్,ముంత కృష్ణవేణి,దొమ్మటి భాగ్యలక్ష్మి,ఎల్లకొండ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ ఉద్యోగులకు ఓడి సౌకర్యం

జగిత్యాల డిసెంబర్ 2 జన సముద్రం జిల్లా ప్రతినిధి
అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 3న బుధవారం దివ్యాంగ ఉద్యోగులందరికీ ఆదర్ డ్యూటీ (ఓడీ )సౌకర్యం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తెలిపారు. మహిళ లు,పిల్లలు, వికలాంగుల, ప్రభుత్వ సీనియర్ సిటిజెన్స్ విభాగం ప్రభుత్వంకు నివేదించిన దృష్ట్యా అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రములోని అన్ని జిల్లాల్లో నిర్వహించే వేడుకల్లో పాల్గొనేందుకు వీలుగా ఈ నెల 3న దివ్యంగులయిన ఉద్యోగుకందరికీ ఓడీ సౌకర్యం ను జీవోఆర్టి నెంబర్ 1683 ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామ కృష్ణారావు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారని దివ్యంగ ఉద్యోగుల సమాచారం కోసం హరి అశోక్ కుమార్ తెలిపారు.



# హన్మాపురం సర్పంచ్ గా దయ్యాల లక్ష్మిని గెలిపించండి

**-వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి సభ్యులు కొండమడుగు నర్సింహ**

**యాదాద్రి భువనగిరి జిల్లా (డిసెంబర్.02)**

జనసముద్రం న్యూస్ భువనగిరి మండల పరిధిలోని హన్మాపురం సర్పంచ్ గా దయ్యాల లక్ష్మిని ప్రజలందరూ ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.మంగళవారం రోజున భువనగిరి మండల పరిధిలోని హన్మాపురం గ్రామంలో ప్రజలందరి మద్దతుతో గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా దయ్యాల లక్ష్మి మరియు వార్డు సభ్యులుగా ఎర్రబోయిన జ్ఞానేశ్వర్,బండి మంజుల,మోత్కూర్ జహంగీర్,మూడుగుల మహేష్,గుంజ రమేష్,మోటె ఎల్లయ్య,కుసుమ భాగ్య,ఎర్రబోయిన లక్ష్మి,తుమ్మేటి కొండలు అనంతరం క్లస్టర్ కేంద్రంలో నామినేషన్లు వేశారు.అంతకుముందు హనుమాపురం గ్రామంలో భారీ ప్రదర్శన చేసి సభా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా





నర్సింహ పాల్గొని మాట్లాడుతూ దయ్యాల లక్ష్మి గ్రామ ఎంపీటీసీగా పని చేసిన కాలంలో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించిందని అన్నారు.భువనగిరి మండలంలో ఉత్తమ ఎంపీటీసీగా అవార్డు కూడా అందుకుందని,ఆదర్శవంతమైన ఎంపిటిసి సభ్యురాలుగా పని చేసిందని తెలిపారు.గ్రామంలో వ్యవసాయ కూలీలు,ఉపాధి హామీ కార్మికులు, రైతులు, వృత్తిదారులు,అసంఘటిత కార్మికులు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం నిర్వహిస్తున్న ప్రజా ఉద్యమాలలో దయ్యాల లక్ష్మి ముందుండి పని చేస్తుందని తెలిపారు.గ్రామం అన్ని రంగాలలో సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే గ్రామం పైన సమగ్రమైన అవగాహన కలిగిన ప్రజా నాయకురాలు దయ్యాల లక్ష్మిని సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలిపించాలని,వారి అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే వార్డు సభ్యులను కూడా ప్రజలు గెలిపించాలని నర్సింహ కోరారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ దయ్యాల నర్సింహ,సర్పంచ్ అభ్యర్థి దయ్యాల లక్ష్మి,వార్డు మెంబర్స్ గా పోటీ చేస్తున్న అభ్యర్థులు,ఎర్రబోయిన రమేష్,రాగాల రాజేశ్వర్, గోదారి బాల్ రెడ్డి,శివరాత్రి దుర్గయ్య, రాగాల సత్తెమ్మ,కోట అంజమ్మ, ఎర్రబొయిన రాజు, కంచికట్ల లక్ష్మయ్య,గాదే రమేష్,కుసుమ అంజయ్య, కసరబోయిన వెంకటయ్య,బండారి బాల్ నరసింహ,ముసుగులో బంగారి తదితరులు పాల్గొన్నారు.

# డ్రీమ్ వ్యూ కాలనీలో సేవరేజ్ సప్లై సమస్యని తెలుసుకుంటున్న కార్పొరేటర్



**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి డిసెంబర్ 3**

కేపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు డ్రీమ్ వ్యూ కాలనీ లో సేవరేజ్ పైప్లైన్ సమస్య ఉందని కాలనీవాసులు తెలుపగా వెంటనే ఆ ప్రాంతాన్ని పరిశీలించి వాటర్ వర్క్స్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి కి సమస్య తీవ్రతను వివరించి వెంటనే ప్రజలకు ఇబ్బంది లేకుండా పరిష్కరించాలని సూచించారు అనంతరం. ఎన్ ఆర్ ఎస్ ఏ కాలనీలోని మంజీరా వాటర్ లైన్ కి సంబంధించి సమస్య ఉందని కాలనీవాసులు తెలపగా సమస్యను వెంటనే పరిష్కరించాలని సూచించారు.. అలాగే చిల్డ్రన్స్ పార్క్ ప్లే ఎక్విప్మెంట్ కొరకు కాలనీవాసులు కోరగా దానికి సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఏ ఈ శ్రీనివాస్ కి సూచనలు చేశారు.. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు హనుమంతరావు, నరసింహారావు, నాగయ్య, ప్రణయ్, అరుణ, జయలక్ష్మి, శ్రీధర్, రవి తాతనేని, నరేష్, శ్యామ్, రవీంద్ర వర్మ, కోటిపల్లి కృష్ణ, కాలనీవాసులు మరియు తదితరులు పాల్గొన్నారు..

# భువనగిరి పట్టణ పెద్ద చెరువు క్రింద చేతికి వచ్చిన వరి పంటలను నీళ్లలో మునగకుండా రైతులను కాపాడాలి

**ఇరిగేషన్ శాఖ ఎస్సీ రవీందర్ గారిని కోరిన పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్**

**వెంటనే తాతనగర్ ఆలూగు నుంచి ఆరు మోరీల కాల్వ వరకు**

**ఆరు మోరీల కాల్వ నుండి యాదనోని చెరువు వరకు కెనాల్ నిర్మాణం చేపట్టాలి**

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

%భువనగిరి పట్టణ పెద్ద చెరువు కింద ఉన్న రైతులు అందరూ పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ గారి దగ్గరకు వచ్చి మేము పండిస్తున్న మా వరి పొలాల పంట చేతికి వచ్చినవి భువనగిరి చెరువు లీకేజీ వల్ల నీళ్లల్లో మునిగి ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ మేము పండించిన పంట పూర్తిగా నీళ్లలో మునిగిపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని తెలపడంతోలి ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ ఎస్సీ రవీందర్





గారిని పోత్నక్ ప్రమోద్ కుమార్ గారి ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన రైతుల బృందంతో కలిసి చెరువు కింద ఉన్న పొలాల సంబంధించిన రైతులను కాపాడాలి వాళ్లు పండించిన పంట నీళ్లల్లో మునిగిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వెంటనే ఆ ప్రాంతాన్ని సందర్శించి రైతుల పొలాల వెంట కాలువ కెనాల్ నిర్మాణం చేయాలని కోరారు పెద్ద చెరువు నీళ్లను రిజర్వాయర్ గా ప్రకటించి భూగర్భ జలాలు ఉండే విధంగా రానున్న రోజులలో ప్రజలకు త్రాగునీటి కష్టాలు లేకుండా చూసి భువనగిరి చెరువుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కాకుండా కాలం నుండి వృధా పోకుండా మరమ్మత్తులు చేసి చెరువులో నీళ్లు నిలువ ఉండేటట్లుగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడం జరిగింది ఇరిగేషన్ ఈఈ శైలేందర్ గారు మాట్లాడుతూ సంబంధిత అధికారులను ఇరిగేషన్ శాఖ ఈఈ శైలేందర్ డీఈ పట్టణ ఏఈ వెంటనే భువనగిరి పెద్ద చెరువును లీకేజీలను ఆపే విధంగా కాలువను కెనాల్ కాల్వగా నిర్మాణం చేయుటకు ప్రణాళికలను సిద్ధం చేయాలని రైతులను ఇబ్బందులను తొలగించే విధంగా చర్యలను చేపట్టాలని ఆదేశించడం జరిగింది కాలేశ్వరం ఈఈ కుర్షిత్ మాట్లాడుతూ కాలేశ్వరం ప్రాజెక్టు కిందనే ఈ పనులను చేసే విధంగా సంబంధిత అధికారులకు ప్రతిపాదనలు చేస్తామని ఈకార్యక్రమంలో రైతులు నక్కల అంజయ్య యాదవ్ నక్కల ముత్యాలు యాదవ్ అల్లం ఊదరి మల్లేష్ అల్లం అంజయ్య కుచ్చుల సుధాకర్ గుండబోయిన నరసింహ కుచ్చుల సత్తయ్య యాదవ్ ఉదరి నరసింహ కుచ్చుల శీను శ్రీశైలం కట్ల శివయ్య బాల మల్లేష్ మహేష్ ఊదరి లక్ష్మయ్య యాదగిరి బసవయ్య పార్వతి మల్లేశం తదితరులు రైతులు పాల్గొనడం జరిగింది

# 13 న వోపా ఆద్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**వోపా కార్యవర్గ సభ్యులు హాజరై సభను విజయవంతం చేయగలరు.**



**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 2 డిసెంబర్**

తేది: 2-12-2025. మంగళవారం రోజున ఉదయం 11-00. గంటలకు హుజురాబాద్ నియోజకవర్గం వోపా కార్యవర్గ సమావేశం జమ్మికుంట లో బ్రహ్మశ్రీ కట్ట నాగభూషణా చారి అధ్యక్షులు వారి గృహము నందు జరిగినది.

ఇట్టి సమావేశము లో 2025 సంవత్సరం నకు నియోజకవర్గంలోని విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ నందు అత్యధిక మార్కులు పొందిన వారి కి ప్రతిభా పురస్కార్ అవార్డు లతో పాటు, నగదు బహుమతి, (ప్రథమ, ద్వితీయ, తృతీయ) తేది: 13-12-2025.న ఉదయము 11-00 గంటలకు, వినాయక ఫంక్షన్ హాల్ జమ్మికుంట నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బహుమతులు ఇవ్వబడును.

అందు కొరకు నేటి సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేయనైనది.

ఆనాటి కార్యక్రమం నకు అధిక సంఖ్య లో విశ్వబ్రాహ్మణ బంధువర్గము, హాజరగుటకు కోరనైనది.

మునిగంటి సత్యనారాయణ, కట్ట నాగభూషణా చారి

ప్రధాన కార్యదర్శి అధ్యక్షులు మరియు వోపా హుజురాబాద్ నియోజకవర్గం కార్యవర్గ సభ్యులు కోరారు.

# రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (డిసెంబర్.02) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన పేషంట్ సెక్యూరిటీ కార్మికులు కనీసం 26,000 వేల శాలరీ ఇవ్వాలి అని డిమాండ్ చేసిన మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్.ఐహెచ్ఎఫ్ఎంఎస్ ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేయుచున్న కాంట్రాక్ట్ పేషెంట్కేర్,సెక్యూరిటీ కార్మికులకు నూతన టెండర్లను పిలవటం,కనీస రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్.హాస్పటల్ ఫెసిలిటీ మేనే సర్వీసెస్ (ఐహెచ్ఎఫ్ఎంఎస్) 3 సంవత్సరాల కాలపరిమితికి 2022 సంవత్సరంలో శానిటేషన్,పే సెక్యూరిటీ సర్వీసులకు టెండర్లను పిలవటం జరిగింది.టెండర్ల కాలపరిమితి 3 సంవత్సరాలు పూర్తి అయి నూతన టెండర్లను పిలిచి కార్మికులకు కనీస వేతనం రూ.26వేల జీతం ఇచ్చే విధంగా నూతన టెండర్






రూపొందించాల్సింది అని అన్నారు.ఈ విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళేందుకు రాష్ట్ర వ్యాపితంగా నిరసన కార్యక్రమా ఆసుపత్రుల్లో నిర్వహించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఎఐ నిర్ణయించినది.అందులో భాగంగా మన ఆసుపత్రిలో డిసెంబర్ 2 నుండి డిసెంబర్ 4 రోజు ఒకగంట నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.అదే విధంగా డిసెంబర్ 5న కోఠిలో హెల్త్ డిపార్ట్మెంట్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమానికి ఘట్కేసర్ ఆసుపత్రిలో పనిచేయుచున్న కార్మికులు వెళ్ళాలని నిర్ణయించటం జరిగింది.కావున తమరికి విషయాన్ని తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కల్లూరి జై చంద్ర,చల్లాపురం లక్ష్మి,మెహార్ ఉన్నేసా,లూథియా,లక్ష్మి,బాలమణి,పుష్ప,శ్వేత,కృష్ణ ,భాగ్య,స్వరూపా,ప్రేమలత,మాధవి,ధనలక్ష్మి,ప్రేమ అమ్మ,పుష్ప,నాగమ్మ,ఊర్మిళ,ఇందిరా,విజయ్,వేణు ,రవి, కుమార్,లావణ్య తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ ఉపాధ్యాయుడు బలరాం ని ఘనంగా సన్మానించిన జమ్మికుంట యం.ఇ.ఓ

**ఆదర్శ ఉపాధ్యాయుడు గుడిమళ్ల బలరాం ని అందలాలెక్కించిన**




**యస్.జి.టి. ఫోరం సంఘాలు**

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి:2 డిసెంబర్**

అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులో బిర్లా ప్లానిటోరియం నందు నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం యం.పి.పి.యస్. కోరపల్లి పాఠశాల నుండి గుడిమళ్ల బలరాం ఉపాధ్యాయుడి ని రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా సన్మానించినందుకుగాను గుడిమళ్ల బలరాం ని జమ్మికుంట మండలంలోని యస్. జి. టి. టీచర్ల ఫోరం తరఫున ఈరోజు సాయంత్రం జమ్మికుంట మండల విద్యా వనరుల కేంద్రం (యం.ఆర్.సి) లో శ్రీమతి మంథని హేమలత ఆధ్వర్యంలో జమ్మికుంట మండల యస్.జి.టి. టీచర్ల తరఫున ఘనంగా సన్మానించడం జరిగింది.

ఈ సందర్భంగా యం.ఇ.ఓ మాట్లాడుతూ గుడిమళ్ల బలరాం గారి సేవలను కొనియాడుతూ అతనికి మరిన్ని అవార్డులు రావాలని ఆ విధంగా పనిచేయాలని తెలియజేయడం జరిగింది ఇంకా మండలంలోని టీచర్లు మాట్లాడుతూ గౌరవ బలరాం గారి సేవలను కొనియాడారు. అవార్డు గ్రహీత గుడిమళ్ల బలరాం గారు తనను సన్మానించిన ప్రతి ఒక్క టీచర్ ను పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జమ్మికుంట యం.ఇ.ఓ. మంథెన హేమలత, డి. రవీందర్, యం. నాగరాజు,ఎం.డి.రజాక్ పాషా, డి.నాగరాజు,జి. కుమారస్వామి, కె.రాజరెడ్డి, డి. రవి, టి.వేణుగోపాల్, యల్. తిరుపతి, బి. రాజు , అజ్మీర తిరుపతి మరియు సి.ఆర్.పి. రవి పాల్గొన్నారు.

# తాజ్పూర్ గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ అభ్యర్థి ఓరుగంటి లక్ష్మ ఆంజనేయులు నామినేషన్ దాఖలు..

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (జనసముద్రం)**

భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో బీసీ మహిళ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ తరఫున బలపరిచిన అభ్యర్థి, ఓరుగంటి లక్ష్మ ఆంజనేయులు నామినేషన్ పత్రాలు సమర్పించారు. అనంతరం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు భారీగా ర్యాలీగా తరలివచ్చి శక్తిని చాటారు.

నామినేషన్ అనంతరం అభ్యర్థి లక్ష్మమ్మ ఆంజనేయులు మాట్లాడుతూ, “గ్రామ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తాను. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం నా ప్రథమ ధ్యేయం”





అని తెలిపారు.

కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.నామినేషన్ దాఖలు రిలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ నాగయ్య , బొమ్మరపు బాలరాజ్ , ఓరుగంటి బాలయ్య బి నరసింహ ఓరుగంటి శీను రాజు ప్రదీప్ ప్రతిక్ ఓరుగంటి ముత్తయ్య జంగయ్య సందర్భంగా గ్రామంలో ఉత్సాహ వాతావరణం నెలకొనగా, కాంగ్రెస్ అభ్యర్థి విజయంపై కార్యకర్తల్లో విశ్వాసం వ్యక్తమవుతోంది. తెలిపారు.

# పదవ తరగతి ప్రత్యేక తరగతుల లను పర్యవేక్షించిన రాష్ట్ర ఎస్సీఆర్టీ డైరెక్టర్ జి.రమేష్





**జగిత్యాల డిసెంబర్ 2 జన సముద్రం జిల్లా ప్రతినిధి**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలను ఆకస్మికంగా సాయంత్రం పదవ తరగతి ప్రత్యేక తరగతిని సందర్శించి అచ్చటి విద్యార్థులతో ఎస్ఎస్సి తరగతి ప్రణాళికను తెలుపుతూ ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించాలని,ఇట్టి ప్రత్యేక తరగతులను తప్పనిసరిగా వినియోగించుకోవాలని, విషయాల వారీగా సందేహాలున్నట్లయితే సంబంధిత ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలని,భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలంటే ఇప్పటినుండే ఉత్తమంగా ఉన్నతంగా కష్టపడాలని, సమయాన్ని ఇతరత్రా పనులకు ఉపయోగించుకోకుండా చదువుకే కేటాయించాలని విద్యార్థులకు సూచించారు.అదేవిధంగా గత సంవత్సరంలో ఫలితాల గూర్చి విద్యార్థులను ఆరా తీయగా జిల్లాలోనే మా పాఠశాల ప్రథమ స్థానంలో ఉందని తెలుపగా డైరెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేసి ఇదే విధంగా ఈ సంవత్సరం కూడా మీరంతా 100% ఉత్తీర్ణులు కావాలని విద్యార్థులకు ఆశీస్సులు అందజేశారు.పాఠశాలలో ఉన్నటువంటి ఐఎఫ్పి బోర్డును ఖచ్చితంగా వినియోగించుకోవాలని తెలిపినారు. అదేవిధంగా తరగతులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను ప్రశ్నిస్తూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరిష్కారాలు కనుగొని అందరు విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యేలా చర్యలు గైకోవాలని ఎప్పటికప్పుడు తాగునీటి విద్యుత్ సౌకర్యాలకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని సూచించి సంతృప్తిని వ్యక్తం చేశారు.

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించాలి : బర్రె జహంగీర్





**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

భువనగిరి ఎంపీ చామల, ఎమ్మెల్యే కుంభం సహకారంతో గ్రామ అభివృద్ధికి తోడ్పడండి

గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే సర్పంచ్లుగా గెలిపించాలని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిలుపునిచ్చారు. భువనగిరి మండలంలోని అనాజిపురం ఎంపిటిసి పరిధిలోని అనాజిపురం, రెడ్డి నాయక్ తండ గ్రామపంచాయతీ సర్పంచ్గా కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమంలో స్వయంగా హాజరై సర్పంచ్ అభ్యర్థులతో కలిసి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు నడుస్తున్నాయని, ప్రజాసంక్షేమంలో ప్రభుత్వ అందిస్తున్న ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాలంటే గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని వారు కోరారు. ఇప్పటికే ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లతోపాటు ఉచిత విద్యుత్తు ఉచిత రేషన్ సన్నబియ్యం, రేషన్ కార్డులు లాంటి పథకాలు బడుగు బలహీన వర్గాలకు చేరుతున్నాయని మరిన్ని సంక్షేమ పథకాలు గ్రామాల్లోని ప్రజలకు చేరాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్టల బాలరాజ్ హీరేకార్ శ్రీనివాస్, అనాజిపురం మాజీ ఉపసర్పంచ్ మైలారం వెంకటేష్, మురళి రెడ్యా నాయక్ తండ కాంగ్రెస్ అభ్యర్థి సునీత రమేష్ నాయక్, తుక్కాపూర్ అభ్యర్థి జనగాం మల్లేష్, ఏడు మేకల మహేష్ యాదవ్, శ్రీరామ్ బాలరాజ్, బొల్లపల్లి అశోక్, రేగు శ్రీనివాస్, అందె జగన్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (డిసెంబర్.02)**

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం ప్రారంభించిన పూర్వ విద్యార్థి విద్యార్థులు ఘట్కేసర్ అభివృద్ధి ప్రదాత మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తరాల ఉద్యమంలో భాగంగా ప్రతి రోజు ఉత్తరాలను పోస్ట్ కార్డు ద్వారా గురుకుల్ చరిత్రను వివరిస్తూ గురుకుల్ ఆస్తులను కాపాడాలి,అలాగే గురుకుల్ పాఠశాల,కళాశాలను అభివృద్ధి చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు రాష్ట్ర మంత్రులకు,ఎమ్మెల్యేలకు మంగళవారం నాడు 207 వ రోజున ఉత్తరాలను పోస్ట్ ద్వారా పంపించడం జరిగింది.

## పెంచికల్ పహాడ్ లో వార్డ్ మెంబెర్ ఏకగ్రీవం



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

భువనగిరి మండలం పెంచికల్ పహాడ్ 6వార్డ్ సభ్యులు సిలివేరు భార్గవి శ్రీను గారు మల్లికార్జున పానల్ లో ఏకగ్రీవం గా ఎన్నోకున్నారు ఈ సందర్భంగా వారు వార్డ్ ప్రజలు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు ఈ కార్యక్రమం సిలివేరు నర్సింగ్ రావు హిరకర్ శ్రీను అచ్చిరెడ్డి నర్సింలు తదితరులు పాల్గున్నారు.

## విస్తృతంగా కొనసాగుతున్న జమ్మికుంట పోలీసుల పెట్రోలింగ్ అక్రమంగా మధ్యం అమ్ముతున్న వ్యక్తి పై కేసు నమోదు.






**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 2 డిసెంబర్**

తేదీ: 2 -12- 2025 రోజున జమ్మికుంట (టౌన్) పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రానున్న లోకల్ బాడీ ఎలక్షన్స్ లో భాగంగా తన సిబ్బందితో టౌన్ పెట్రోలింగ్ చేస్తూ ఉండగా ఆబాది జమ్మికుంట కి చేరుకునేసరికి బోల్ల శంకర్ తండ్రి: మల్లయ్య గ్రామం: ఆబాది జమ్మికుంట అను అతడు ఎలాంటి లైసెన్స్ లేకుండా అక్రమంగా మద్యమును అమ్ముతూ ఉండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట (టౌన్) సి.ఐ. యస్. రామకృష్ణ తెలిపారు.అతని వద్ద నుండి దాదాపు 5790/బి రూపాయల విలువగల లిక్కర్ ని స్వాధీనం చేసుకున్నారు. సదరు వ్యక్తి ని అదుపులోకి తీసుకోవడం జరిగింది.

## హనుమపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బీసీ నాగపురి సువర్ణ కృష్ణ. నామినేషన్ దాఖలు....





**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

భువనగిరి మండలంలోని మండలం హనుమాపురం గ్రామ సర్పంచ్ గా బీసీ మహిళ కోటలో . నాగపురి సువర్ణ కృష్ణ యాదవ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు వేయడం జరిగింది సర్పంచ్ పానెల్ వార్డ్ మెంబర్లు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొని నామినేషన్ సమర్పించడం జరిగింది వారు మాట్లాడుతూ గారిని గెలిపించుకొని గ్రామ అభివృద్ధికి సహకరించుకుందామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏనుగు సంజీవరెడ్డి, మోర లింగారెడ్డి సప్న కుమారి రంగ సందీప్ తుమ్మేటి మహేష్ యాదవ్ సురేష్ తోటకూర అశోక్ ఎర్రబోయిన లలిత బండారి సంజీవ పల్లపు రాజు రంగాల పద్మ సింగిరెడ్డి లింగారెడ్డి నర్సిరెడ్డి రంగా అంజయ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమపురం గ్రామ సర్పంచి అభ్యర్థిగా గా బీసీ మహిళ కోటలో శివ జ్యోతి వెంకటేష్ నామినేషన్ దాఖలు....

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**



భువనగిరి మండలంలోని మండలం హనుమాపురం గ్రామంలో సర్పంచ్ గా బీసీ మహిళ కోటలో తుమ్మేటి శివ జ్యోతి వెంకటేష్ యాదవ్ నామినేషన్ దాఖలు వేయడం జరిగింది సర్పంచ్ పానెల్ వార్డ్ మెంబర్లు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు ధర్మారెడ్డి గ్రామ నాయకులు పాల్గొని నామినేషన్ సమర్పించడం జరిగింది వారు మాట్లాడుతూ శివ జ్యోతి వెంకటేష్ గారిని గెలిపించుకొని గ్రామ అభివృద్ధికి సహకరించుకుందామని తెలిపారు ఈ కార్యక్రమంలో గోమూరి ఎల్లారెడ్డి రంగ భవాని మల్లేష్ గౌడ్. సీతా నరహరి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి ఇద్దరి సస్పెన్షన్

**యాదాద్రి భువనగిరి జిల్లా (డిసెంబర్.02)**

**జనసముద్రం న్యూస్ బీబీనగర్**

బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఇన్చార్జ్ అధ్యక్షుడు గోలి సంతోష్ రెడ్డి మరియు మమ్మద్ కుతుబుద్దిన్ (మిట్టు) ఇరువురు బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున,క్రమశిక్షణ చర్య కింద వీరిని మండల శాఖ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగింది.ఇకనుండి వీరికి పార్టీకి ఇప్పటినుండి ఎటువంటి సంబంధము లేదని మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు తెలియజేశారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు



**జగిత్యాల డిసెంబర్ 02 జన సముద్రం జిల్లా ప్రతినిధి**

జగిత్యాల పట్టణ 14వ వార్డులో 15 లక్షలతో సీసీ రోడ్డు డ్రైనేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,అడువల జ్యోతి లక్ష్మణ్,తాజా మాజీ కౌన్సిలర్ లు కూతురు పద్మ,శేఖర్,బద్దం జగన్ మోహన్ రెడ్డి,కూతురు రాజేష్,కోరే గంగమల్లు,పిట్ట ధర్మరాజు,పంబాల రాము,తిరుమలయ్య,గంగన్న,లింగారెడ్డి,చెట్పల్లి సుధాకర్,దుమాల రాజ్ కుమార్,డిఈ ఆనంద్,ఎఈ అనిల్ పట్టణ వార్డు ముఖ్య నాయకులు మున్సిపల్ సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన యువతీ యువకులు

**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 2 రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ రిపోర్టర్ రెడ్డి మల్ల నర్సయ్య**



ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం వేములవాడ అర్బన్ మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ మరియు ఎర్రం మధు ఆధ్వర్యంలో అనుపురం గ్రామం బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి శ్రీ ఎదురుగట్ల విష్ణు సమక్షంలో దాదాపు 50 మంది మహిళలు యువతీ యువకులు బిజెపి పార్టీలో చేరారు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి మరియు పెద్దలు మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీ ప్రతాప రామకృష్ణ మరియు బిజెపి రాష్ట్ర దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీ కుమ్మరి శంకర్ జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం మరియు శ్రీ గోపు బాలరాజు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఖాళీ అవుతున్న ఉమ్మడి బిఆర్ఎస్ పార్టీ

**జనసముద్రం న్యూస్ నవంబర్ 2 రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ రిపోర్టర్ రెడ్డిమల్ల నర్సయ్య**



కాంగ్రెస్ పార్టీలో జోరుగా చేరికలుబీజేపీ బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం దేగావత్ తండా ఉమ్మడి మానాల పరిధిలో బీజేపీ బిఆర్ఎస్ పార్టీలకు చెందిన కుసునోత్ బీరయ్య గుగులోత్ బాలు బిక్యా రాజు లక్క తిరుపతి భీమగ జన్ లాల్ ప్రభాస్ పవన్ తిరుపతి విజయ్ లతో పాటు సుమారు 30 మంది మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు

వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగి%శీ%దన్నారు ఉమ్మడి మానాల పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు.

# యానిమల్ ఛాన్స్ వచ్చివుంటే తిరస్కరించే దాన్ని: రసిక దుగల్



బాలీవుడ్ నటి రసిక దుగల్ మరోసారి తన సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచింది. పితృస్వామ్యాన్ని ప్రోత్సహించే సినిమాలను తాను ఎప్పటికీ అంగీకరించబోనని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా బాలీవుడ్‌లో భారీ విజయం సాధించిన 'యానిమల్' వంటి సినిమా ఆఫర్ తనకు వస్తే తాను 'నో' చెప్పేదానినని తెలిపింది. 'మీర్జాపూర్', 'ఢిల్లీ క్రైమ్' వంటి పాపులర్ వెబ్ సిరీస్‌లతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రసిక దుగల్.. సినిమాలను ఎంచుకునే విషయంలో తన విధానాన్ని తాజాగా ఒక ఇంటర్వ్యూలో పంచుకుంది. నేను ఎంచుకునే ప్రతి సినిమా యొక్క రాజకీయాలు నాకు చాలా ముఖ్యం. కేవలం పైపైన చూడడం కాకుండా, అది నా నిర్ణయాలకు మూలస్తంభంగా నిలుస్తుంది. ఒకవేళ నాకు 'యానిమల్' వంటి సినిమాలో అవకాశం వచ్చి ఉంటే దానికి నేను ఖచ్చితంగా 'నో' చెప్పేదాన్ని. ఎందుకంటే పితృస్వామ్యాన్ని ప్రోత్సహించే ప్రాజెక్ట్‌ను నేను ఒకరోజు అంగీకరిస్తానేమోననేదే నా అతిపెద్ద భయం అని రసిక దుగల్ అన్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

# అడల్ట్ కామెడీతో సైక్ సిద్ధార్థ

టాలీవుడ్ యువ నటుడు నందు, యామిని భాస్కర్ జంటగా నటిస్తున్న సినిమా 'సైక్ సిద్దార్థ'.




మీలాంటి యువకుడి కథ అనేది ఉపశీర్షిక. అడల్ట్ కామెడీతో తెరకెక్కుతున్న ఈ మూవీకి వరుణ్ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా ప్రియాంక రెబెకా శ్రీనివాస్, సాక్షి అత్రి, మౌనిక తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నిర్మాత శ్యామ్ సుందర్ రెడ్డితో పాటు నందు కూడా ఈ చిత్ర నిర్మాణంలో భాగస్వామిగా ఉన్నారు. ఈ చిత్రం డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే అడల్ట్ కామెడీగా ఈ చిత్రం రాబోతుందని తెలుస్తుంది. ఎక్కువగా బూతులతోనే ట్రైలర్‌ను నింపేశారు.



# సమంత దంపతులు అమెరికాలో సెటిల్ అవుతారా?

రాజ్, సమంతల వివాహంపై గతంలో జ్యోతిష్యుడు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.
2023 జూన్ 27న ఆయన చేసిన ట్వీట్‌లో .. సమంత 2024లో ప్రేమలో పడుతుంది, 2025లో రెండో పెళ్లి చేసుకుంటుంది, 2026లో భర్తతో కలిసి అమెరికాలో సెటిల్ అవుతుందని పేర్కొన్నారు. ఈ జోష్యంలో ముందటి రెండు విషయాలు నిజమవడంతో, ఇప్పుడు మూడో అంశం సమంత 2026లో అమెరికాకు వెళ్లి సెటిల్ అవుతుందా? అని నెటిజన్స్ ముచ్చటించుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రశాంత్ కినీ కూడా తాజాగా స్పందిస్తూ, సమంత విషయంలో నేను చెప్పిన జ్యోతిష్యం నిజమైంది అని మరోసారి పోస్ట్ చేశారు. అయితే సమంత 2026లో అమెరికాలో సెటిల్ అయితే?ఆమె సినిమాలకు గుడ్‌బై చెబుతుందా? ఇకపై టాలీవుడ్ ప్రాజెక్టుల్లో కనిపించదా? అంటూ అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


# నన్ను కాదు.. మీ తల్లిదండ్రులను ఆరాధించండి: శివ కార్తికేయన్

కుటుంబానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలంటూ నటుడు శివ కార్తికేయన్ తన అభిమానులకు సూచించారు. తల్లిదండ్రులను, భగవంతుడిని ఆరాధించాలంటూ విజ్ఞప్తి చేశారు. సోషల్ మీడియాని సరైన రీతిలో వినియోగించుకుని, కెరీర్‌లో ముందుకెళ్లాలని సలహా ఇచ్చారు. చెన్నైలో నిర్వహించిన ఓ ఎంటర్‌టైన్‌మెంట్ యాప్ లాంచ్ ఈవెంట్‌లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, ప్రపంచ చెస్ ఛాంపియన్ గుకేశ్ దొమ్మిరాజు కూడా పాల్గొన్నారు.
"సోషల్ మీడియాకు అతుక్కుపోయి విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దు. కెరీర్‌పై దృష్టి పెట్టండి. అన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో నాకు ఖాతాలున్నా.. ఆయా యాప్స్‌లో ఎప్పుడు? ఏ చర్చ జరుగుతుంటుందో నాకు తెలియదు. మీరు కూడా మీ అవసరం మేరకు సోషల్ మీడియాని వాడండి. మిగిలిన విషయాలు పట్టించుకోవద్దు. అలాగే నన్ను అభిమానించే బదులు మీ తల్లిదండ్రులను ఆరాధించండి" అని శివ కార్తికేయన్ పేర్కొన్నారు. ఇటీవల 'మదరాసి'తో ప్రేక్షకుల ముందుకొచ్చిన శివ కార్తికేయన్ ప్రస్తుతం 'పరాశక్తి' (%ఖుతీఞుయిఖుని్ష్త్రఱ%)లో నటిస్తున్నారు. పొలిటికల్ డ్రామాగా సుధా కొంగర తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో



శ్రీలీల హీరోయిన్. రవి మోహన్, అథర్వ కీలక పాత్రలు పోషిస్తున్నారు. 2026 సంక్రాంతికి విడుదల కానుంది.

# సెలబ్రిటీలు మరణిస్తే ఇంత దిగజారుడా



ఇదేం జర్నలిజం అంటూ వాపోయిన జాన్వీ సెలబ్రిటీలు మరణించినప్పుడు మీడియా వ్యవహరిస్తోన్న తీరుపై నటి జాన్వీకపూర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. తన తల్లి శ్రీదేవి మరణించినప్పుడు అందరూ తనను టార్గెట్ చేశారని బాధ పడ్డారు. కొందరు తన మాటలను మీమ్స్‌గా కూడా ఉపయోగించుకున్నారని అవి చూసినప్పుడు కలిగిన బాధ మాటల్లో వర్ణించలేనని అన్నారు. తాజాగా లెజెండరీ నటుడు ధర్మేంద్ర మృతి చెందినప్పుడు కూడా మీడియా అత్యుత్సాహం చూపించిందని అది నిజమైన జర్నలిజం కాదని జాన్వీ అసహనం వ్యక్తంచేశారు.తన తల్లి మరణించినప్పుడు టీవీ చూడడానికి కూడా భయం వేసిందని జాన్వీ అన్నారు. అమ్మ మరణంపై ఎన్నో అవాస్తవాలు రాశారు. ఒక కూతురుగా ఎంతో గందరగోళానికి గురయ్యాను. ఎప్పటికీ కోలుకోలేనేనని భయపడ్డా. ఆ తర్వాత అన్నీ అర్థం చేసుకొని నా పనిపై దృష్టిపెట్టాను అని జాన్వీ చెప్పారు. తాను ఇండస్ట్రీలోకి రావడానికి కొన్ని నెలల ముందే మా అమ్మ ఈ లోకాన్ని విడిచిపెట్టింది. నా తొలి చిత్రం ప్రచారంలో నేను మా అమ్మను గుర్తుచేసుకుంటూ చెప్పిన మాటలపై కొందరు మీమ్స్ చేశారు. నన్ను టా÷-గ్గ÷ట్ చేసి మాట్లాడేవారు. అవి చూసి కొన్ని రోజులు అన్నిటికీ దూరంగా ఉన్నాను. ఆ కాలాన్ని నేను ఇప్పటికీ మర్చిపోలేను. ఆ సమయంలో నేను ఏది చెప్పినా అది అందరికీ తప్పుగానే అనిపించేది. తల్లి మరణంపై కుమార్తె బాధ పడితే దాన్ని కూడా అపహాస్యం చేస్తారని ఎవరైనా ఊహించగలరా. ధర్మేంద్ర విషయంలో కొందరు మరింత దిగజారి ప్రవర్తించారు. సెలబ్రిటీల విషయంలో ఇలా జరగడం ఇదే తొలిసారి కాదు.. వ్యూస్, లైక్స్ కోసం ఇష్టం వచ్చింది రాస్తున్నారు. ఇలాంటి ధోరణిని ప్రోత్సహించకూడదని జాన్వీ అన్నారు.

### హిందీలో అడుగు పెట్టాలంటే ఆర్భాటం తప్పనిసరి

# మళయాల నటుడు దుల్కర్ సల్మాన్

హిందీ, మలయాళ చిత్ర పరిశ్రమల మధ్య ఎంతో వ్యత్యాసం ఉందని నటుడు దుల్కర్ సల్మాన్ అన్నారు. హిందీలో ప్రవేశించాలంటే హంగూ..ఆర్భాటంఅవసరం అన్నారు. లేదంటే మనలను కనీసం చూడకూడా చూడరని వ్యాఖ్యానించారు. భాషతో సంబంధం లేకుండా వరుస సినిమాలతో అలరిస్తున్న దుల్కర్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో బాలీవుడ్‌లో పనిచేసిన అనుభవాన్ని పంచుకున్నారు. హిందీ సినిమాలో నటించేటప్పుడు పెద్ద స్టార్ అని అనిపించుకోకపోతే వాళ్లు ఎంతో నిర్లక్ష్యం చేస్తారని అన్నారు. తాను బాలీవుడ్‌లో నటించేటప్పుడు నా చుట్టూ ఎప్పుడూ ఇద్దరు వ్యక్తులు ఉండేవారు. నేను స్టార్ అని అందరినీ నమ్మించాల్సి వచ్చింది.



లేకపోతే నాకు కనీసం కూర్చోవడానికి కుర్చీ కూడా ఉండదు. మోనిటర్ చూడడానికి స్థలం కూడా ఇవ్వరు. మన చుట్టూ జనాలు ఉంటేనే వాళ్లు మనల్ని గుర్తిస్తారు. లగ్జరీ కారులో వస్తేనే మనల్ని స్టార్ అనుకుంటారు. అలాంటి భావన దురదృష్టకరం. మలయాళ సినిమా సెట్‌లో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంటుంది. ఎక్కువ ఖర్చు ఉండదు. లగ్జరీకి ప్రాధాన్యం ఇవ్వరు. రాష్ట్రంలో ఎన్నో ప్రాంతాల్లో షూటింగ్ చేస్తాం. ఇంటినుంచి అన్నీ తెచ్చుకుంటాం. ఎక్కువగా సొంత ఖర్చులే పెట్టుకుంటాం అని దుల్కర్ అన్నారు. 2018లో దుల్కర్ కార్వాన్ చిత్రంతో హిందీ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టారు. ఇటీవలే 'కాంత'తో ప్రేక్షకులను పలకరించారు. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం డిసెంబర్ 12 నుంచి నెట్‌ప్లిక్స్ వేదికగా ప్రసారం కానున్నట్లు వార్తలు వస్తున్నాయి.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం,డిసెంబర్,03.2025

# చెరువు నీరు దళితుల భూములకు అందాలి

**ఓబులవారిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్, 02**



ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం రాళ్లచెరువు పల్లె గ్రామపంచాయతీ చెరువు నీరు ఆయకట్ట కాలవ ద్వారా భూములకు అందాలి వ్యవసాయ బోరు స్థోమత లేని దళితులు వారి భూములు పంట పండించుకునే అవకాశం లేక చెరువు ఆయకట్ట ద్వారా నీరు అందవలసి ఉన్న చెరువు ఆయకట్ట కాలవ హక్కు కలిగిన భూములు వర్షాధార పంట పండించుకొనుటకు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నప్పుడు వర్షపునీరు చెరువు ఆయకట్ట కాలవ ద్వారా మా పొలాలకు రావాలని చెరువులో నీరు ఉన్నప్పుడు చెరువు ఆయకట్ట కాలువ నీటి సాగుభూములు కలిగిన రైతులు కాలవ ద్వారా నీరు వచ్చే మార్గం చూడాలని సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు కాలవ పనులకు అవకాశం కల్పించకుండా దళిత భూములకు నీరు అందకుండా చూడడం దళితులు భూములను పంట పండించుకునే అవకాశం లేదని సంబంధిత జిల్లా అధికారులు రాష్ట్ర అధికారులు రాళ్లచెరువు పల్లె చెరువు ఆయ కట్ట కాలవ సాగు నీరు పారుదల హక్కు కలిగి భూముల యజమానులు ప్రత్యేకమైన వినతి పత్రాల ద్వారా ఓబులవారిపల్లె మండల అభివృద్ధి అధికారి వారికి, ఓబులవారిపల్లి మండల తాసిల్దార్ వారికి,జిల్లా కలెక్టర్ వారికి, నీటిపారుదల శాఖ మంత్రి వారికి, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వారికి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వారికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి వారికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషనర్ వారికి, ప్రత్యేక వినతి పత్రాలను పంపిస్తూ ప్రత్యేకంగా పత్రికారంగానికి భూములకు నీరు అందని రైతులు పాణ్యం సుబ్రమణ్యం స్వామి, తో కలసి 20మంది రైతులు ఉన్నారు.

# కారంపూడి ఎస్సీ కాలనీలోని మురికి కాలువలో లభ్యమైన పసికందు



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, డిసెంబర్ 2:**

మాచర్ల నియోజకవర్గం లోని మండల కేంద్రమైన కారంపూడి ఎస్సీ కాలనీలోని మురికి కాలువలో రోజులు గడిచిన పసికందు లభ్యమైంది. స్థానికులు ఆ పసికందును చూసి చలించిపోయారు. కాలువలో నుంచి బయటికి తీసి చూడగా మృతి చెంది ఉంది. మృతి చెందిన పసికందుని స్థానికులు పూడ్చి వేశారు. మానవత్వం మచ్చుకు కూడా లేనట్లు ప్రవర్తించిన సంఘటన ఇది.. నిజంగా ఇంత దారుణంగా ఉంటారా మనుషులు అనిపించేలా చేశారు. నవమాసాలు మోసి కన్న ఆ కన్నతల్లి మనసు దీనికి ఎలా అంగీకరించిందో అని స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

# మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గన్నవరం శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్థిక సహాయం.

**గన్నవరం డిసెంబర్ 2 ( జనసముద్రం ప్రతినిధి సురేష్ )**





కృష్ణా జిల్లా గన్నవరం మండలం,గన్నవరం లోని వేములపల్లి కోదండరామయ్య కళాశాల గన్నవరంలో చదువుతున్న విద్యార్థినులు మహ్మద్ అబిదా, ఏ.లక్షిత, వేల్పుల బ్యూలా, ఏ. కాక్షాయణి, జి. దివ్య మణి ఒక్కొక్కరికి రు. 3000/–చొప్పున మొత్తం 15000/–లు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం, అందజేయడమైనది, కళాశాల ప్రిన్సిపాల్ మానవత బాధ్యులందరినీ విద్యార్థులకు సిబ్బందికి పరిచయం చేశారు. మానవత చైర్మన్ మదుపల్లి బాలకృష్ణమూర్తి మాట్లాడుతూ, రక్తదానం యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించి రక్త దాతలు ఎవరైనా ఉన్నచో తెలియచేయవలసినదిగా విద్యార్థులను కోరారు కన్వీనర్ కర్రా వరప్రసాద్ మాట్లాడుతూ లక్ష్యం ధ్యేయంగా చేసుకొని లక్ష్య సాధనకై ఇప్పటినుండి కృషిచేసినట్లయితే జీవితంలో తప్పకుండా విజయం సాధిస్తారని విద్యార్థులందరూ లక్ష్య సాధనకై కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. అధ్యక్షులు వీసం ప్రసాదరావు మాట్లాడుతూ ఐకమత్యంగా ఉంటే ఎలాంటి సమస్యనైనా సాధించవచ్చునని కాబట్టి భారతీయులందరూ ఐక్యంగా ఉండాలని, తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కోశాధికారి పొట్లూరి రామకృష్ణారావు సంయుక్త కార్యదర్శి వడ్లమూడి వెంకటేశ్వరరావు గౌరవ సలహాదారు ముక్కామల సుబ్బారావు సభ్యుడు కనగాల వెంకటేశ్వరరావు కళాశాల ప్రిన్సిపాల్ డి శ్రీనివాసరావు అధ్యాపకులు సిబ్బంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


# సైబర్ నేరాలపై కోనంపేటలో సిఐ కొండారెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 2**

లక్కిరెడ్డిపల్లి మండలం కోన్నంపేట గ్రామం సచివాలయం నందు కోనం పేట గ్రామ ప్రజలకు రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, మహిళలపై జరుగుతున్నటువంటి దాడులు, సైబర్ నేరాలు, అసాంఘిక కార్యకలాపాల గురించి అవగాహన కార్యక్రమం లక్కిరెడ్డిపల్లి సిఐ టీవీ కొండారెడ్డి ఏర్పాటు చేయడం జరిగినది. సిఐ కొండారెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రజలకు సెల్ ఫోన్ కు వచ్చేటటువంటి ఎటువంటి లింకులు ఓపెన్ చేయద్దని పేర్కొన్నారు ఒకవేళ ఓపెన్ చేస్తే సైబర్ని ఎరగాళ్ల ఆధీనంలోకి మీ ఫోన్ వెళ్లి మీ వ్యక్తిగత సమాచారం మొత్తం వారికి తెలుస్తుందని తెలియజేశాడు సైబర్ నేరగాళ్ల బారిన పడ్డటువంటి వారు ఎవరైనా ఉంటే మా దృష్టికి తీసుకురావాలని తెలిపాడు గుర్తుతెలియని వ్యక్తులు మీకు తారాసపడినట్లయితే మాకు తెలియజేయాలని వాహనం నడిపే వాళ్ళు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ నెమ్మదిగా వెళ్లాలని సూచించాడు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది, గ్రామ యువకులు, మహిళలు, పెద్దలు పాల్గొనడం జరిగినది.

# లక్కిరెడ్డిపల్లెలో కుక్కల బాబోయ్ కుక్కలు



**లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ డిసెంబర్ 2**

లక్కిరెడ్డిపల్లె టౌన్ లో పెట్రోల్ బంకు వద్ద, బస్టాండ్ నందు, మెయిన్ రోడ్ లో కుక్కలు గుంపులు గుంపులుగా 10 నుంచి 15 వరకు ఒక్కసారిగా వస్తూ ప్రజలను, పాదాచారులను, ద్విచక్ర వాహనదారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి రెండు రోజుల క్రితం లక్కిరెడ్డిపల్లి నుంచి కోనంపేటకు వెళు తున్న ద్విచక్ర వాహనదారుని వెంబడించగా అతను కిందపడి గాయాలు పాలయ్యాడు ఉదయాన్నే పిల్లలను స్కూల్ కి పంపించాలన్న తల్లిదండ్రులు కుక్కలు ఎక్కడ దాడి చేస్తాయో అని కర్రలు తీసుకుని స్కూల్ వద్ద దింపి వస్తున్నారు అధికారులు స్పందించి కుక్కల బెడద నుంచి కాపాడాలని ప్రజలు భావిస్తున్నారు

# అదుపు తప్పి డివైడర్ ఎక్కిన కారు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 2 ద్వారకాతిరుమల.**



ద్వారకాతిరుమల తిమ్మాపురం గ్రామ శివారులో మంగళవారం ఉదయం ద్వారకా తిరుమల వస్తున్న కారు అదుపుతప్పి డివైడర్ను ఢీకొని డివైడర్ పై ఎక్కింది. కారులో ప్రయాణిస్తున్న వారు క్షేమం ఘటన జరిగింది.
పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి కనకదుర్గమ్మ





**కుందుర్పి డిసెంబర్ 2 జనసముద్రం న్యూస్ :**

భక్తాదులు కనకదుర్గమ్మ దేవత మూర్తిని భక్తిశ్రద్ధలతో ఏమనిస్తితో పూజలు చేసి కొలిచిన అలాంటి భక్తాదులను అమ్మవారు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లికొంగుబంగారంగావిరజల్లుతుంది అనడంలో సందేహం లేదు. మంగళవారం మండల కేంద్రమైన కుందుర్పి గ్రామంలో వెలసిన కనకదుర్గమ్మకు, కుందుర్పి గ్రామ దేవత కొందుర్పమ్మ దేవత మూర్తికి ఇరువురికిమంగళవారంప్రత్యేకపూజలునిర్వహించారు. తో లత అమ్మవారికి అర్చకులు వివిధ రకాల పూలమాలలతో పుష్పలంకరణ చేసినారు.
అమ్మవారికి ప్రతి మంగళవారం శుక్రకారం దినాలలో అర్చకులు ఆధ్వర్యంలో విశేష పూజా కార్యక్రమాలు చేపట్టేలా కొనసాగుతు ఉన్నాయి.
అమ్మవారు ఆదిశక్తిని గొప్ప మహిమాన్వితరాలైన కనకదుర్గమ్మను,కుందరపమ్మనుభక్తాదులుదర్శించుకునితమనుచల్లగాదీవించాలనిఅమ్మవారి అనుగ్రహం పొందారు. అనంతరం భక్తాదు లకు అర్చకులు తీర్థప్రసాదాలను పంచిపెట్టారు. గ్రామదేవతకుందరపమ్మ, కనకదుర్గమ్మ దేవాలయాల్లో ప్రక్క ప్రక్కనే వెలిసిన విషయం పాఠకులకు తెలిసినదే..
ఈ కార్యక్రమంలో భక్తాదులు గ్రామ స్తులు పాల్గొన్నారు.సందేహం లేదు. మంగళవారం మండల కేంద్రమైన కుందుర్పి గ్రామంలో వెలసిన కనకదుర్గమ్మకు, కుందుర్పి గ్రామదేవత కొందుర్పమ్మ దేవత మూర్తికి ఇరువురికిమంగళవారంప్రత్యేకపూజలునిర్వహించారు. తోలతఅమ్మవారికి అర్చకులు వివిధ రకాల పూలమాలలతోపుష్పలంకరణ చేసినారు.
అమ్మవారికి ప్రతి మంగళవారం శుక్రకారం దినాలలో అర్చకులు ఆధ్వర్యంలో విశేష పూజా కార్యక్రమాలు చేపట్టేలా కొనసాగుతు ఉన్నాయి.
అమ్మవారు ఆదిశక్తిని గొప్ప మహిమాన్వితరాలైన కనకదుర్గమ్మను, కుందరపమ్మను భక్తాదులు దర్శించుకుని తమను చల్లగా దీవించాలని అమ్మవారి అనుగ్రహం పొందారు.
అనంతరం భక్తాదు లకు అర్చకులు తీర్థప్రసాదాలను పంచిపెట్టారు. గ్రామ దేవత కుందరపమ్మ, కనకదుర్గమ్మ దేవాలయాల్లో ప్రక్క ప్రక్కనే వెలిసిన విషయం పాఠకులకు తెలిసినదే.. ఈ కార్యక్రమంలో భక్తాదులు గ్రామ స్తులు పాల్గొన్నారు.

# పావు కాసు బచ్చా.. మీది ఒక చరిత్రా..?

- **సమాధికి చందాలెత్తే నువ్వా ప్రశ్నించేది..?**
- **విగ్రహాల దొంగతనంలో నీ వాటా ఎంత..?**
- **దమ్ముంటే మాచర్ల అభివృద్ధి పై చర్చకు రండి..!**
- **గోపిరెడ్డి, కాసు మహేష్ రెడ్డిలపై జూలకంటి ఫైర్**

**జనసముద్రంన్యూస్,వెల్దుర్తి , డిసెంబర్ 2:**



జూలకంటి కుటుంబ చరిత్ర ఏమిటో తెలుసుకొని మాట్లాడుపావుకాసుబచ్చా అని మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు.
మంగళవారం వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు గోపిరెడ్డి, కాసు మహేష్ రెడ్డిలపై ఆయన ధ్వజమెత్తారు.
మీ కుటుంబలో ఒకరు చనిపోతే సమాధికట్టడానికి చందాలువసూళ్లుచేసిన చరిత్ర కాసు కుటుంబానిదని విమర్శించారు. నిజంగా తాను కంత్రినైతే పల్నాడు జిల్లాలో వైసీపీకి నో ఎంట్రీ బోర్డును ఎప్పుడో పెట్టేవాళ్లమని చెప్పారు.
జంట హత్యలు చేసిన పిన్నెల్లి సోదరులపై కేసుల కాకుండా.. కిరీటాలు పెట్టాలా అని ప్రశ్నించారు.
కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పిన్నెల్లి సోదరులు సాగించిన సాధింపులు, వేధింపులు, అక్రమవసూళ్లనుంచిమాచర్ల ప్రజలను కాపాడామని గుర్తు చేశారు.
నియోజకవర్గంలోప్రశాంతవాతావరణనెలకొల్పుతుంటే అగ్గిరాజేయాలని చూస్తున్నారా..? అని నిలదీశారు. మైనార్టీల జంట హత్య ఎందుకు చేశారో చెప్తేపిన్నెల్లికుటుంబంరోడ్డున పడుతోందని చెప్పారు.నా తండ్రి దివంగత నాగిరెడ్డి 1964 నుంచి ఎమ్మెల్యే అని..,పల్నాడుప్రాంత ప్రజలు మమ్మల్ని మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించి, గుండెల్లో పెట్టుకున్నారని చెప్పుకొచ్చారు. 2019 గుంటూరులో మా ఇంటికి వచ్చిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అండ్ కో 4 గంటలు కూర్చొని ఏం రాజకీయం చేయాలని చూశాడో తెలుసుకోని మాట్లాడాలని సూచించారు.
నాగార్జునసాగర్ చరిత్ర గురించి ఏం తెలుసని పావుకాసుబచ్చా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మీరాజకీయాలు కారణంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆద్యులైన ముత్యాలరాజు ఏమయ్యారో పల్నాడు ప్రజలకు తెలుసు అని వివరించారు.

**విగ్రహాల దొంగతనంలో నీ వాటా ఎంత గోపిరెడ్డి...?**

విగ్రహాల దొంగతనంలో నీ వాటా ఎంత గోపిరెడ్డి అని ఎమ్మెల్యే జూలకంటి ప్రశ్నించారు. పిన్నెల్లి విగ్రహాల దొంగతనం కేసులో ముద్దాయిగా ఉన్నారో లేరోప్రకాశంజిల్లా, చందోలు బౌద్ధ మ్యూజియంలోని రికార్డులను అడగాలని ఆయన సూచించారు. ఆ రికార్డులు తెరిస్తే.., నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి కాళ్లపై పడిన పిన్నెల్లి కుటుంబం చరిత్ర బయటకొస్తోందని విమర్శించారు. మాచర్ల నియోజకవర్గం అభివృద్ధిపై దమ్ము, ధైర్యం ఉంటే చర్చకు సిద్ధమా.. గోపిరెడ్డి, పావు కాసు..? అని సవాల్ విసిరారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను గెలిపించండి..



- **సిపిఐ తోనే పేదల జీవితాలలో మార్పు.**
- **సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్.**

**దామరచర్ల మండలం.**
**డిసెంబర్ 02.(జనసముద్రం న్యూస్):**

ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి కొరకు పనిచేసే సిపిఐ అభ్యర్థులను సర్పంచ్ లుగా గెలిపించాలని సిపిఐ దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ అన్నారు,రెండో విడతగా త్వరలో జరగబోయే స్థానిక సంస్థల గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని గ్రామాలలో వార్డు సభ్యులనుసర్పంచ్ అభ్యర్థులను తప్పక గెలిపించాలని పార్టీ కార్యకర్తలను కోరారు,స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశవాదులను,అవినీతిపరులను ఓడించాలని నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేసే సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ అభ్యర్థులు అయితే గ్రామాలను మరింత అభివృద్ధి చేసికోవచ్చునని సంపాదన కాకుండా ప్రజల కొరకు పని చేస్తారని అన్నారు,వేరే పార్టీ వారు అయితే ఎన్నికల్లో గెలిచినా పదవీ కాలం పూర్తి కాగానే ఆ తర్వాత మళ్ళీ ప్రజలకు కనపడరని అందుకే ప్రజల మధ్యన ఉండి ప్రజలకోసంపనిచేసేసిపిఐఅభ్యర్థులను గెలిపించాలని కార్యకర్తలు అందరూ కష్టపడి సిపిఐ అభ్యర్థిని గెలిపించి గ్రామాలలో కమ్యూనిస్టుల సత్తా చాటాలని అలాగే కలిసి వచ్చే పార్టీలను కలుపుకొని పోయి గెలుపుని సాధించాలని కార్యకర్తలను కోరారు.ఇట్టి సమావేశంలో సిపిఐ సహాయ కార్యదర్శి ధనావత్ శాంత,గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దిరావత్‌లింగనాయక్,సీనియర్ నాయకులు జమ్ముల కోటయ్య,గజ్జల లక్ష్మీనరసింహారెడ్డి,భాగం శేషయ్య, శుద్ధ బోయిన రాములు,పేరుపొంగు లక్ష్మయ్య,చక్రి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి.







**జనసముద్రం న్యూస్ ,డిసెంబర్ 2**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల.**

గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల గ్రామంలో బుధవారంజరగబోయేరైతన్నమీకోసం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన జరగనున్నది. సీఎంపర్యటనవిజయవంతంగా,సజావుగాసాగేందుకు స్వయంగాక్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నాను ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు. రైతన్న మీకోసం కార్యక్రమం ముగింపు సభలో సీఎం రైతులతో ముఖాముఖిమాట్లాడేందుకుప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నల్లజర్ల – పోతవరం రోడ్ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ స్థలం, సభా స్థలిని కలెక్టర్ కీర్తి చేకూరి , ఆర్డీవో సుస్మితారాణి , జిల్లా అధికారులు మరియు ముఖ్యమైన నాయకులతో కలిసి పరిశీలించారు. సీఎంపర్యటనలోఎటువంటిఅవాంఛనీయసంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలను అధికారులు చేపట్టారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications

# దివ్యాంగులలో ఆత్మస్థైర్యాన్ని నింపేలా జిల్లా స్థాయి క్రీడా పోటీలు, మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య,





**జనసముద్రం న్యూస్ ,డిసెంబర్ 2**
**మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ,**

దివ్యాంగులలో ఆత్మస్థైర్యాన్ని నింపేలా జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య తెలిపారు.

మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఆటల పోటీలకు జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంత రెడ్డి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ లతో కలిసి హాజరై జెండా ఊపి పోటీలు ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా అదనపు(రెవెన్యూ) కలెక్టర్, పి. చంద్రయ్య మాట్లాడుతూ దివ్యాంగులకు జిల్లాస్థాయి ఆటల పోటీలు నిర్వహించడం ద్వారా వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగ క్రీడాకారులు పోటీలలో నైపుణ్యం ప్రదర్శించాలని, జిల్లాలోని దివ్యాంగులకు జూనియర్స్ (18 సం.ల లోపు బాల బాలికలకు వేరువేరుగా), సీనియర్స్ (18 సం.ల నుండి 54 సం.ల వరకు మహిళలు, పురుషులకు వేరువేరుగా) వివిధ విభాగాలలో ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. అంధులకు రన్నింగ్, షార్ట్ పుట్, చెస్, బధిరులకు రన్నింగ్, షార్ట్ పుట్, జావెలిన్ త్రో, శారీరక దివ్యాంగులకు షార్ట్ పుట్, జావెలిన్ త్రో, క్యారమ్స్, బుద్ధి మాంద్యం దివ్యాంగులకు రన్నింగ్, షార్ట్ పుట్ విభాగాలలో పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, దివ్యాంగ క్రీడాకారులు పాల్గొన్నారు.

# పలువురు రౌడీ షీటర్ల బైండోవర్

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 2 డిసెంబర్**

తేదీ: 2- 12- 2025 మంగళవారం రోజున ముందు జరగబోయే లోకల్ బాడీ ఎలక్షన్స్ లో భాగంగా జమ్మికుంట మండలంలో గల సస్పెక్ట్ లు మరియు గ్రామాల్లో గల ట్రబుల్ మంగర్స్ మరియు పాత మద్యం అమ్మకం దారులు దాదాపు 10 మందిని ఈరోజు జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ ఎస్. రామకృష్ణ జమ్మికుంట తహసీల్దార్ వద్ద బైండోవర్ చేయించినట్లు ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు.

# నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి , మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**జనసముద్రం న్యూస్ ,డిసెంబర్ 2,**
**మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్,**





తెలంగాణ రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో 3వ విడత నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామపంచాయతీలో ఈ నెల 3వ తేదీ నుండి జరగనున్న 3వ విడత నామినేషన్ ప్రక్రియ కొరకు చేసిన ఏర్పాట్లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్, సి.ఐ. దేవేందర్ రావు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్లను తీసుకోకూడదని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితాలో పూర్తి వివరాలతో రూపొందించాలని, ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలని తెలిపారు.

ఎన్నికలగుర్తుల కేటాయింపులు జాగ్రత్త వహించాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అవసరమైన సామాగ్రి జిల్లాలో అందుబాటులో ఉందని, అవసరం మేరకు వినియోగించుకోవాలని తెలిపారు.

విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు.

అనంతరం కిష్టంపేట గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో మద్దతు ధర ప్రకారం నగదు జమ చేయాలని తెలిపారు.

కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో చేపట్టిన పట్టణ ఆరోగ్య కేంద్రం, అమృత్ 2.0, సమీకృత కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తదనంతరం 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకుప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో చేపట్టిన ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదుల మరమ్మత్తు, అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించి ఆహారం తయారీ సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైననిత్యవసర సరుకులను వినియోగించడంతో పాటు సిబ్బంది పరిశుభ్రత నిబంధనలను పాటించాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన భోజనశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు.

ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

